https://teluguislam.net



# ఉపవాసం ప్రాముఖ్యత

**10వ అంశం :** రమజాన్ శుభాలకు నోచుకోనివాడు దురదృష్టవంతుడు

**وَعَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: دَخَلَ رَمَضَانُ فَقَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: "إِنَّ هٰذَا الشَّهْرَ قَدْ حَضَرَكُمْ وَفِيهِ لَيْلَةٌ خَيْرٌ مِنْ أَلْفِ شَهْرٍ مَنْ حُرِمَهَا فَقَدْ حُرِمَ الْخَيْرَ كُلَّهُ وَلَا يُحْرَمُ خَيْرَهَا إِلَّا كُلُّ مَحْرُومٍ". رواه ابن ماجه**

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం ఒకసారి రమజాన్ మాసం వచ్చినప్పుడు దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రకటించారు: ఇప్పుడు ప్రారంభమయిన నెలలో ఒక రేయి ఉంది. అది (ఘనతావిశిష్ఠతల రీత్యా) వెయ్యి నెలల కంటే శ్రేష్ఠమైనది. దాని (భాగ్యాని)కి నోచుకోనివాడు అన్ని రకాల మేళ్ళనూ కోల్పోయినట్లే".

ఆయన ఇంకా ఇలా అన్నారు: దురదృష్టవంతులు మాత్రమే ఘనమైన రేయి (లైలతుల్ ఖద్ర్) భాగ్యానికి నోచుకోకుండా ఉంటారు. (ఇబ్నెమాజా)★

**11వ అంశం :** రమజాన్ మాసాన్ని పొంది కూడా పాపాలను ప్రక్షాళనం చేయించు కోలేక పోయినవారు నాశనమయిపోతారు.

**عَنْ كَعْبِ بْنِ عُجْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ "أُحْضُرُوا الْمِنْبَرَ فَحَضَرْنَا فَلَمَّا ارْتَقَى دَرَجَةً قَالَ: (آمِينْ) فَلَمَّا ارْتَقَى الدَّرَجَةَ الثَّانِيَةَ قَالَ: (آمِينْ) فَلَمَّا ارْتَقَى الدَّرَجَةَ الثَّالِثَةَ قَالَ: (آمِينْ) فَلَمَّا نَزَلَ قُلْنَا يَارَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ لَقَدْ سَمِعْنَا مِنْكَ الْيَوْمَ شَيْئًا مَا كُنَّا نَسْمَعُهُ، قَالَ: إِنَّ جِبْرِيلَ عَرَضَ لِي فَقَالَ بَعُدَ مَنْ أَدْرَكَ رَمَضَانَ فَلَمْ يُغْفَرْ لَهُ قُلْتُ (آمِينْ) فَلَمَّا رَقِيتُ الثَّانِيَةَ قَالَ بَعُدَ مَنْ ذُكِرْتَ عِنْدَهُ لَمْ يُصَلِّ عَلَيْكَ فَقُلْتُ (آمِينْ) فَلَمَّا رَقِيتُ الثَّالِثَةَ قَالَ بَعُدَ مَنْ أَدْرَكَ أَبَوَيْهِ الْكِبَرُ عِنْدَهُ أَوْ أَحَدَهُمَا فَلَمْ يُدْخِلَاهُ الْجَنَّةَ قُلْتُ (آمِينْ)". رواه الحاكم**

కాబ్ బిన్ ఉజ్రా (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) మమ్మల్ని వేదిక (మింబర్)ను సిద్ధపరచమని ఆదేశించారు. మేము ఆయన కొరకు వేదికను తెచ్చిపెట్టాం. ఆయన దానిపైకి ఎక్కటానికి మొదటి మెట్టుమీద కాలుపెట్టగానే "ఆమీన్" అని అన్నారు.

---

★ *అల్‌బానీగారి సహీహ్ సునన్ ఇబ్నెమాజా - మొదటి సంపుటి 1333వ హదీసు.*

https://teluguislam.net



తర్వాత రెండవ మెట్టుపైకెక్కి మళ్లీ "ఆమీన్" అని అన్నారు. ఆ తర్వాత మూడో మెట్టుపైకి ఎక్కినప్పుడు కూడా "ఆమీన్" అని అన్నారు. (అది విని మేము చాలా ఆశ్చర్యపోయాం. ప్రసంగం ముగిసిన తర్వాత ఆయన క్రిందికి దిగి రాగానే) మేమంతా కలిసి "దైవప్రవక్తా! ఈ రోజు మేము మీ నోటి నుండి ఇంతకు ముందెన్నడూ వినని పలుకులు విన్నాం. (ఏమిటీ విశేషం)?" అని ప్రశ్నించాం. అందుకాయన మాకు ఈ విధంగా వివరించారు: ఇందాక జిబ్రయీల్ దూత నా దగ్గరికి వచ్చి, "రమజాన్ మాసాన్ని పొంది కూడా తన పాపాలను ప్రక్షాళనం చేయించుకోలేకపోయినవాడు నాశనమయిపోతాడు" అని శపించారు. దానికి సమాధానంగా నేను "ఆమీన్" (తథాస్తు) అని అన్నాను. తర్వాత నేను రెండో మెట్టు ఎక్కినప్పుడు ఆయన మళ్లీ (నా దగ్గరకు వచ్చి) "తన ముందు మీ (అంటే దైవప్రవక్త) ప్రస్తావన వచ్చినప్పటికీ మీపై దరూద్ పఠించనివాడు నాశనమయిపోతాడు" అని శపించారు. దానికి నేను "ఆమీన్" అని అన్నాను. ఆ తర్వాత మూడో మెట్టు ఎక్కుతున్నప్పుడు ఆయన మళ్లీ "తల్లిదండ్రుల్ని-లేక వారిద్దరిలో ఏ ఒక్కర్ని అయినా సేవించుకునే అవకాశం లభించినప్పటికీ వారికి సేవ చేసి స్వర్గాన్ని పొందలేకపోయినవాడు నాశనమయి పోతాడు" అని శపించారు. దానికి కూడా నేను "ఆమీన్" అని అన్నాను. *(హాకిమ్)*★

## 12వ అంశం:

**وَعَنْ أَبِي أُمَامَةَ الْبَاهِلِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُوْلُ: "بَيْنَمَا أَنَا نَائِمٌ أَتَانِي رَجُلَانِ فَأَخَذَا بِضَبْعَيَّ فَأَتَيَابِي جَبَلاً وَعْرًا فَقَالَا: اصْعَدْ فَقُلْتُ: إِنِّي لَا أُطِيْقُهُ، فَقَالَا: إِنَّا سَنُسَهِّلُهُ لَكَ فَصَعِدْتُ حَتَّى إِذَا كُنْتُ فِي سَوَاءِ الْجَبَلِ إِذَا بِأَصْوَاتٍ شَدِيْدَةٍ، قُلْتُ: مَا هٰذِهِ الْأَصْوَاتُ؟ قَالُوْا: هٰذَا عُوَاءُ أَهْلِ النَّارِ، ثُمَّ انْطَلَقَ بِي فَإِذَا أَنَا بِقَوْمٍ مُعَلَّقِيْنَ بِعَرَاقِيْبِهِمْ مُشَقَّقَةٍ أَشْدَاقُهُمْ تَسِيْلُ أَشْدَاقُهُمْ دَمًا، قَالَ قُلْتُ: مَنْ هٰؤُلَاءِ؟ قَالَ: الَّذِيْنَ يُفْطِرُوْنَ قَبْلَ تَحِلَّةِ صَوْمِهِمْ ......"** . الحديث رواه ابن خزيمة وابن حبان (صحيح)

దైవప్రవక్త (సల్లం) ఇలా చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ అబూ ఉమామా బాహిలీ (రజి) తెలియజేశారు : నేను నిద్రపోతుండగా నా దగ్గరికి ఇద్దరు వ్యక్తులు వచ్చారు. వారిరువురూ నా భుజాలు పట్టుకొని నన్ను ఓ కొండ దగ్గరికి తీసుకొని వెళ్ళి, "ఈ కొండెక్కండి" అని అన్నారు. ఆ కొండ ఎక్కటం చాలా కష్టం. అందుకని 'నేను ఎక్కలేను' అన్నాను. అందుకు వారు "మేము మీకు సౌలభ్యాన్ని కలుగజేస్తాం ఎక్కండి అన్నారు". అప్పుడు నేను (కాస్త ధైర్యం తెచ్చుకొని) కొండ పైకెక్కి శిఖరం వరకూ చేరుకున్నాను. అక్కడ ఏవో భయంకరమైన అరుపులు, ఆర్తనాదాలు వినిపించ సాగాయి. నేను వారిద్దరితో

★ అల్‌బానీగారి సహీహ్ అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ మొదటి సంపుటి 985వ హదీసు

https://teluguislam.net



"ఈ అరుపులు ఏమిటీ?" అని అడిగాను. "ఇవి నరకవాసుల అరుపులు" అని చెప్పారు వారు. ఆ తర్వాత వారు నన్ను వెంటబెట్టుకొని ఇంకాస్త ముందుకు వెళ్ళారు. అక్కడ నేను కొంతమందిని చూశాను. వారు తలక్రిందులుగా వ్రేలాడబడి ఉన్నారు. వారి ముఖాలు చీల్చబడి ఉన్నాయి. వాటి నుండి రక్తం కారుతూ ఉంది. "వీళ్ళెవరు?" అని అడిగాను. దానికి ఆ ఇద్దరు వ్యక్తులు సమాధానమిస్తూ; "వీళ్లు వేళకు ముందే ఉపవాసాన్ని విరమించు కునేవారు" అని చెప్పారు. (ఇబ్నెఖుజైమా, ఇబ్నెహిబ్బాన్-సహీహ్)★

★ అల్‌బానీగారి సహీహ్ అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ మొదటి సంపుటి 995వ హదీసు